సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలి

కేసముద్రం, జూన్ 27 : రైతులు సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని కేవీకే మల్యాల శాస్త్రవేత్త కిశోర్ సూచించారు. మండలంలోని కల్వల గ్రామంలో గురువారం ఖరీఫ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటల సాగులో పురుగు మందుల మందుల వినియోగాన్ని తగ్గించాలని, వెదజల్లే పద్ధతిలో వరి సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్‌జ్యోతి, ఏఈవో మేఘన, రైతులు పెరటి వెంకట్రామనర్సయ్య, గంట దామోదర్‌రెడ్డి, ఆకుల సుధాకర్, గండి శ్రీనివాస్, పాల శ్రీనివాస్, డొనికెని నాగేశ్వరరావు, బొగ్గ యాలాద్రి పాల్గొన్నారు.

సబ్ సెంటర్‌లో రికార్డులు తనిఖీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష

నులిపురుగుల మాత్రలు పంపిణీ చేయాలి

డోర్నకల్, జూన్ 27 : విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలను వంద శాతం పంపిణీ చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. గురువారం ఆయన చిల్కోడు ప్రభుత్వ పాఠశాల, సబ్ సెంటర్‌ను సందర్శించారు. నిర్వహణ రికార్డులను పరిశీలించి మాట్లాడారు. ప్రతి విద్యార్థికి నులి పురుగుల మాత్రలు వేయాలన్నారు. సీజనల్ వ్యాధులపై విద్యార్థుల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, సీహెచ్‌వో కృష్ణార్జున రావ్, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, సీహెచ్‌వో వీరాబాబు పాల్గొన్నారు.

వారసత్వ భూమి పట్టా చేయాలని ఆందోళన

మందుడబ్బాతో చెట్టు ఎక్కి రైతు ఆత్మహత్యాయత్నం

చెట్టు ఎక్కి పురుగుల మందు డబ్బాతో నిరసన వ్యక్తం చేస్తున్న రైతు బాలు

నర్సింహులపేట, జూన్ 27 : వారతసత్వంగా వచ్చిన భూమిని పట్టా చేయాలని ఓ రైతు మందు డబ్బాతో చెట్టు ఎక్కి రైతు ఆత్మహత్యాయాన్ని పాల్పడిన ఘటన గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగింది. వివరాల్లోకి వెళితే.. పెద్దనాగారం రెవెన్యూ శివారులోని పెద్దనాగారం స్టేజీ గ్రామ పంచాయతీ హజ్యాతం డాకు చెందిన భూక్యా బాలు అనే రైతుకు వారసత్వంగా వచ్చిన రెండు ఎకరాల భూమి ఉంది. రెవెన్యూ అధికారుల తప్పిదం కారణంగా భూమి మరో వ్యక్తి పేరున పట్టా అయింది. ఇందులో బాలు తన కూతురు వివాహం కోసం 28 గుంటల భూమి అమ్మాడు. భూమి పట్టా మరొకరి పేరుతో ఉండడంతో కొనుగోలు చేసిన వ్యక్తి పట్టా చేసే అవకాశం లేకుండాపోయింది. మీ సేవలో దరఖాస్తు చేసుకోవడంతో గురువారం సర్వేయర్ భూమి కొలతకు రాగా బంధువులు అడ్డుకున్నారు. 10 ఏళ్లుగా తిరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని కన్నీటి పర్యంతమైన బాలు అక్కడే ఉన్న చెట్టు ఎక్కి 30 నిమిషాలపాటు నిరసన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకుని తహసీల్దార్ నాగరాజు బాలుతో మాట్లాడి పోలీసుల సమక్షంలో భూమి సర్వే చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో చెట్టు దిగి వచ్చాడు.

కళాశాలల మరమ్మతు వెంటనే చేపట్టాలి

భోజనాన్ని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

- విద్యాప్రమాణాలు పెంపొందించాలి
- కచ్చితంగా మెనూ పాటించాలి
- ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా

మహబూబాబాద్/ గూడూరు, జూన్ 27: గిరిజన సంక్షేమ కళాశాలల్లో వెంటనే మరమ్మతులు చేయించాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె మహబూబాబాద్ ముత్యాల మ్మగూడెం హాస్టల్, గూడూరు మండలంలోని దామరవంచ గిరిజన సంక్షేమ కళాశాలను గురువారం తనిఖీ చేశారు. కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఆర్‌వో ప్లాంట్‌ను పరిశీలించారు. డైనింగ్, టాయిలెట్స్ పై కప్పు, తాగునీటి సరఫరా, తదితర సమస్యలుంటే తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తరగతి గదులు, డార్మెటరీ హాల్‌లో లైట్లు, ఫ్యాన్లను పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తిచేయాలన్నారు. నాణ్యమైన భోజనం, మెనూ ప్రకారం అందిస్తున్నారా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా టీచర్లకు తెలియజేయండి.. వారు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించి ఫలితం పొందాలన్నారు. ఆమె వెంట డీడీ ఎర్రయ్య, ఆర్‌సీఓ రాజ్యలక్ష్మి, ఏటీడీవో సత్యవతి తదితరులు ఉన్నారు.

బయ్యారం ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి

సీపీఐ, బీసీ నాయకులు

మాట్లాడుతున్న అజయ్, శంతన్‌రామరాజు

మహబూబాబాద్, జూన్ 27 : కేంద్ర, రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని సీపీఐ ఫ్లోర్ లీడర్ అజయ్, బీసీ సంక్షేమ సంఘం బాధ్యుడు శంతన్‌రామరాజు డిమాండ్ చేశారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధన ఉద్యమ సమయంలో కేసుకు సంబంధించి అజయ్, శంతన్‌రామరాజు, మల్లికార్జున్ మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ప్రారంభించి, యువతకు ఉద్యోగాలు కల్పించాలన్నారు. రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలు బీజేపీ సాధించిందని, ప్రజలకు మేలు చేస్తారనే వారిని గెలిపించినట్లు గుర్తిచేశారు. అదేవిధంగా బయ్యారం ఉక్కు ఉద్యమంలో పాల్గొని కేసుల పాలైన వారిపై కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

ముత్యాలమ్మ చెరువుకట్ట వద్ద దగ్ధమైన ఈత చెట్లు

ఈతచెట్ల దగ్ధం

చిన్నగూడూరు జూన్27: మండల కేంద్రం శివారు ముత్యాలమ్మ చెరువు కట్ట వద్ద గౌడ సొసైటీ ఆధ్వర్యంలో నాటిన ఈత చెట్లు గురువారం దగ్ధమయ్యాయి. ఉపాధి పథకంలో భాగంగా ముత్యాలమ్మ చెరువుకట్ట వద్ద, ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను తొలగించి చెత్తాచెదారానికి నిప్పంటించడంతో చెరువుకట్టకు ఉన్న పదుల సంఖ్యలో ఈతచెట్లు కాలి బూడిదయ్యాయి. గౌడ సొసైటీ ఆధ్వర్యంలో గత ప్రభుత్వం మూడేళ్ల క్రితం నాటిన ఈత చెట్లు మరో మూడేండ్లలో ఉపయోగంలోకి రానున్న సమయంలో దగ్ధమయ్యాయి. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు హరిత మొక్కలపై ప్రత్యేక శ్రద్ధి చూపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని గౌడసంఘ నాయకులు కోరుతున్నారు.

ఎనుమాముల మార్కెట్‌లో పలు టెండర్లు ఖరారు

కార్యదర్శి ధరావత్ రెడ్డినాయక్

కాశీబుగ్గ, జూన్ 27: వరంగల్‌లోని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో పారిశుధ్యం, క్యాంటీన్, టాయిలెట్స్ క్లీనింగ్, వరంగల్ లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌లో క్లీనింగ్‌కు 11 నెలల నిర్వహణ కోసం టెండర్లను ఖరారు చేసినట్లు కార్యదర్శి ధరావాత్ రెడ్డినాయక్ గురువారం తెలిపారు. మిర్చి యార్డు క్లీనింగ్‌కు మార్కెట్ కమిటీ రూ. 8 లక్షలు నిర్ణయించగా, ఆరు దరఖాస్తులు వచ్చాయి. జె.ప్రణయ్ రూ. 4.95 లక్షలు, కాటన్ యార్డుకు రూ. 5 లక్షలు నిర్ణయించగా, మూడు దరఖాస్తులు వచ్చాయి. సీహెచ్ సుధాకర్ టెండర్‌ను రూ. 5 లక్షలకు పొందాడు. పసుపు యార్డుకు రూ. 5.50 లక్షలు నిర్ణయించగా, మూడు దరఖాస్తులు రాగా, వి.నర్సింగ్ రూ. 3,99,930లకు దక్కించుకున్నాడు. ధాన్యం యార్డుకు రూ. 3.30 లక్షలు నిర్ణయించగా, కే వెంకటేశ్వర్లు రూ. 3,28,999 పొందాడు. లక్ష్మీపురం మోడల్ కూరగాయల మార్కెట్‌కు రూ. 18 లక్షలు నిర్ణయించగా, నలుగురు పోటీ పడ్డారు. అందులో చిండాలియా అర్జున్ రూ. 13.75 లక్షలకు, టాయిలెట్స్ నిర్వహణకు రూ. 9 లక్షలు నిర్ణయించగా, నలుగురు పోటీ పడ్డారు. అందులో పోలెపాక రమేశ్ రూ. 2.50 లక్షలకు దక్కించుకున్నాడు. అలాగే, కాటన్ క్యాంటీన్‌కు రూ. 2.75 వేలు నిర్ణయించగా ముగ్గురు పోటీ పడ్డారు. ఇందులో ఐలోని రాజు రూ. 3.80 లక్షలకు పొందినట్లు మార్కెట్ కార్యదర్శి రెడ్డినాయక్ తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు మార్కెట్ పరిధిలోని పాన్‌షాపుల నిర్వహణను రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే, మార్కెట్ ప్రధాన కార్యాలయం ఎదుట ఉన్న క్యాంటీన్‌కు నలుగురు దరఖాస్తులు చేసుకోగా, ముగ్గురు లక్ష రూపాయల డీడీలు ఇవ్వకపోడంతో ఆ టెండర్‌ను ప్రస్తుతానికి పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. కాగా, పత్తి, ఆపరాల యార్డుల్లో పారిశుధ్య పనుల నిర్వహణ టెండరుదారులు సిండికేట్‌గా మారి అధిక ధరకు పొందినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

క్షీరగిరిక్షేత్రంలో డీఎఫ్‌వో పూజలు

పాలకుర్తి, జూన్ 27 : పాలకుర్తిలోని లక్ష్మీనరసింహాస్వామి క్షీరగిరిక్షేత్రంలో గురువారం జిల్లా ఆటవీశాఖ అధికారి ఎల్ లావణ్య కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో వారిని సన్మానించి, ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు దేవగిరి లక్ష్మన్న డీవీఆర్‌శర్మ దేవగిరి, అనిల్ శర్మ, మత్తగజం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట ఎంపీపీ తిరుపతిరెడ్డి అరెస్టు

- దళిత బంధు, ఎంజేపీలో సీట్లు ఇప్పిస్తానని మోసం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

శాయంపేట, జూన్ 27 : ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డితో పాటు మరొకరిని పోలీసులు అరెస్టు చేశారు. దళిత బంధు పథకం, ఎంజేపీలో సీటు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసిన ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు ఎంపీపీపై కేసు నమోదు చేసి గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై ప్రమోద్‌కుమార్ తెలిపారు. మాందారిపేటకు చెందిన ముక్కెర రమేశ్ 2022లో దళిత బంధు పథకానికి అప్లయ్ చేసుకున్నాడు. ఈ విషయం తెలిసిన ఎంపీపీ ప్రగతి సింగారం గ్రామానికి చెందిన పంగ ఇంద్రయ్యతో కలిసి ముక్కెర రమేశ్ నుంచి డబ్బులు వసూలు చేయాలని కుట్ర పన్నారు. ఇంద్రయ్య సూచన మేరకు ఎంపీపీని రమేశ్‌కు కలువగా, దళిత బంధు పథకం రావాలంటే రూ.2లక్షలు చెల్లించాలని చెప్పాడు. దీన్ని రమేశ్ ఇంద్రయ్యకు ఫోన్ పే ద్వారా రూ.50వేలు, నగదు రూ.50 వేలు మొత్తం రూ.లక్ష చెల్లించి ఎంపీపీకి ఇవ్వాలని చెప్పాడు. అలాగే మహాత్మా జ్యోతిబా పూలే గురుకులంలో సీట్లు ఇప్పిస్తానని మాందారిపేట, పరకాల మండలం మల్లక్కపేటకు చెందిన మరో ముగ్గురి నుంచి ఎంపీపీ తిరుపతిరెడ్డి రూ.50 వేలు వసూలు చేశాడు. డబ్బులు తీసుకుని కూడా పని చేయకపోవడంతో బాధితులు తమ డబ్బులు ఇవ్వాలని అడిగితే ఎంపీపీ తిరుపతిరెడ్డి రేపు మాపు అంటూ తిప్పుతున్నాడు. ఇలా రెండేళ్లు గడవడంతో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, ఎంపీపీ తిరుపతిరెడ్డి, పంగ ఇంద్రయ్యను అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

త్వరలో పాకాలలో బోటు షికారు

పునఃప్రారంభించేందుకు అధికారుల ఏర్పాట్లు

ఖానాపురం, జూన్ 27: పాకాలలో త్వరలోనే బోటు షికారు పునఃప్రారంభం కానుంది. ఈ మేరకు అటవీ అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేస్తున్నారు. పాకాల సరస్సుకు గురువారం బోటును తీసుకొచ్చారు. కొన్నేళ్లుగా పాకాలలో బోటు షికారు సేవలు నిలిచిపోయిన విషయం తెలిసిందే. గతేడాది బీఆర్ఎస్ ప్రభుత్వం పాకాల సరస్సులోకి గోదావరి జలాలను తీసుకొచ్చి శాశ్వత జల వనరులు కల్పించడంతో సరస్సు ఏడాది పొడవునా జలకళ సంతరించుకుంటున్నది. కాగా, ప్రస్తుతం అటవీ శాఖ అధికారులు ప్రైవేట్ ఏజెన్సీకి సంబంధించిన బోటును తీసుకొచ్చారు. కొద్దిరోజులపాటు సరస్సులో ట్రయల్ రన్ నిర్వహించనున్నట్లు తెలిసింది. పర్యాటకుల సంఖ్య బాగా ఉంటే అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేలా, లేకుంటే ప్రైవేట్ సంస్థకు లీజుకు ఇచ్చే యోచనలో అధికారులు ఉన్నట్లు తెలిసింది. జూలై 1న ఎమ్మెల్యే దొంతి లేదా జూలై 5న రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా బోటింగ్‌ను పునఃప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

నందినగర్ కాలనీలో మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి

మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, జూన్ 27 : ప్రజలకు అత్యవసరంగా ఉపయోగపడే అభివృద్ధి పనులే త్వరగా పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో బైపాస్ రోడ్డు నుంచి నందినగర్‌కు వెళ్లే రోడ్డులో వరద కాల్వ సమస్యను గుర్తించి, డ్రైనేజీ ప్రొటెక్షన్ వాల్ పనులకు శంకుస్థాన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డులో నిర్మించే డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా అభివృద్ధి పనులు కొనసాగించాలన్నారు. తాగునీటి సరఫరాలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతకు అధికారులు కృషి చేయాలన్నారు. రైల్వేగేట్, ఈద్గా బజార్, భవానీనగర్‌తండాలోని డ్రైనేజీల్లో చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్‌యాదవ్, వైస్ చైర్మన్ మార్రేన్ని వెంకన్న, కౌన్సిలర్లు విజయమ్మావెంకటయ్య, గుగులోత్ బాలూనాయక్, సురేశ్, టీపీఎస్ ప్రవీణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ పాల్గొన్నారు.

ట్యాంకర్ వద్ద నీటి కోసం పోటీ పడుతున్న తండావాసులు

ట్రంకుతండాలో తాగునీటి తిప్పలు

డోర్నకల్, జూన్ 27 : డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రంకుతండాలో తాగునీటికి తండావాసులు ఇబ్బందిపడుతున్నారు. మిషన్ భగీరథ పైపులైను పగలడంతో మూడు రోజులుగా తాగునీళ్లు రావడం లేదు. దీంతో అధికారులు ప్రత్యామ్నాయంగా మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్‌తో నీళ్లు సరఫరా చేస్తున్నారు.

గార్ల పీఎస్‌ను తనిఖీ చేస్తున్న ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

గార్ల పోలీస్‌స్టేషన్ తనిఖీ

గార్ల, జూన్ 27 : గార్ల పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, క్రైమ్‌రేట్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీసు క్వార్టర్స్‌ను పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా విధులు నిర్వర్తించాలన్నారు. ఆయన వెంట డీఎస్పీ తిరుపతి, సీఐ భూక్యా రవికుమార్, ఎస్సై జీనత్‌కుమార్, ఏఎస్సై రవీందర్ పాల్గొన్నారు.



ప్రమోషన్ పొందిన వారిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులకు సన్మానం

దంతాలపల్లి, జూన్ 27: దంతాలపల్లి, నర్సింహులపేట మండలాల్లో వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రమోషన్‌పై వెళ్లగా, గురువారం టీపీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించి, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, రెండు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యర్శులు రవీందర్, శ్రీనివాస్, వేణుగోపాల్, క్రాంతికుమార్, వెంకటరాంనర్సయ్య, సురేందర్, రమేశ్, రామలింగం, రవీంద్రచారి, పద్మావతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధూపదీప నైవేద్య అర్చక సంఘం బాధ్యుడిగా రమణశర్మ

దంతాలపల్లి, జూన్ 27: దంతాలపల్లి, నర్సింహులపేట, తొర్రూరు, పెద్దవంగర, చిన్నగూడూరు మండలాల ధూపదీప నైవేద్య అర్చక సంఘం బాధ్యులుగా పోలంపల్లి రమణశర్మ, బొడ్డుపల్లి మహేశ్‌లను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కృష్ణమాచార్యులు తెలిపారు. గురువారం ఈ సందర్భంగా రమణశర్మ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అర్చకులు ఎదుర్కోంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. జిల్లా సమావేశంలో అర్చకుల సమస్యలు, ఆక వనరులపై చర్చించినట్లు తెలిపారు.

'రైతు భరోసాను వెంటనే అందజేయాలి'

పాలకుర్తి, జూన్ 27 : వానకాలం పంట సాగుకు ప్రభుత్వం ఇప్పటి వరకు రైతు భరోసా సహాయం ప్రకటించలేదని, ఎప్పుడు అందజేస్తారో స్పష్టం చేయాలని బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రైతులు పంటల సాగుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో పంట పెట్టుబడి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు ఎలాంటి ప్రకటన చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వానకాలం సీజన్ ప్రారంభంలోనే రైతులకు రైతుబంధు ఇచ్చిందన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఎకరాకు రూ15వేలు రైతు భరోసా ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే రైతు భరోసా అందించి, రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

దంతాలపల్లి, జూన్ 27 : మండలంలోని పెద్దముప్పారంలో బాధిత కుటుంబాన్ని జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. గ్రామానికి చెందిన బక్కయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం మృతదేహంపై పూలమాల వేసి నివాళిలర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు సంజీవరావు, సతీశ్ తదితరులు ఉన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డి

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ధర్నా

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

హనుమకొండ, జూన్ 27 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం హనుమకొండ కలెక్టరేట్ ముందు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేశ్, ప్రధాన కార్యదర్శి టీ ఉప్పలయ్య ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారని అన్నారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ కార్మికులకు నెలకు రూ.21వేల వేతనం ఇస్తుంటే తెలంగాణలో మాత్రం రూ.16వేలు ఇస్తున్నారన్నారు. కనీస వేతనాల అమలు, క్రమబద్ధీకరణ కోసం కార్మికులంతా ఐక్యంగా ఉద్యమాలు చేయడానికి సిద్ధం కావాలని రమేశ్ పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ పీ ప్రావీణ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిముట్లు, మాస్కులు, చెప్పులు, గ్లౌజ్‌లు సబ్బులు, కొబ్బరి నూనె, సంవత్సరానికి రెండు జతల యూనిఫామ్స్ ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు అమలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కనీస వేతనాలు, పని భద్రత కల్పిస్తామని చెప్పిన సీఎం రేపు హనుమకొండ పర్యటనలో ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, MASHUQ RABBANI SOHAIL MOHAMMED (New Name) previously called MOHAMMED M R SOHAIL (Old Name) and Residing at H.No. 16-1-846, SRR Thota, Kareemabad, Warangal Dist. T.S., India Solemnly declare. NTW-000

CHANGE OF NAME

I, SHAMSHUDDIN SULTAN ALI DHANANI, R/o. 8-9-183, Polavari Street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHAMSHUDDIN DHANANI. NT-328263

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై దాడి

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు, కేసు నమోదు

కాజీపేట, జూన్ 27 : ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను కారు డ్రైవర్ అకారణంగా కొట్టినందుకు కాజీపేట పీఎస్‌లో గురువారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. సీఐ సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ వన్ డిపో ఆర్టీసీ బస్సు డ్రైవర్ కొలిపాక రవి ఈ నెల 25న ఉదయం హైదరాబాద్ ఉప్పల్ నుంచి హనుకొండకు సూపర్ లగ్జరీ బస్సు నడుపుకుంటూ వస్తున్నాడు. కాజీపేట పట్టణం బాపూజీనగర్ కృష్ణవేణి పాఠశాల సమీపంలో వెనుకాలే వచ్చిన కారు డ్రైవర్ బస్సును లెఫ్ట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేసి బస్సు ముందు అడ్డంగా ఆపాడు. దీంతో డ్రైవర్ బస్సును ఆపగా, కారు డ్రైవర్ బస్సు ఎక్కి డ్రైవర్ సీట్‌లో ఉన్న డ్రైవర్‌ను బూతులు తిడుతూ దాడి చేశాడు. బస్సు ప్రయాణికులు ఇద్దరు వచ్చి ఆపినా వినలేదు. కారు డ్రైవర్ మడికొండ, వినాయక నగర్‌కు చెందిన రాకేశ్‌గా గుర్తించినట్లు తెలిపారు. డ్రైవర్‌తో పాటు ప్రయాణికులను తిట్టిన కారు డ్రైవర్ రాకేశ్‌పై చర్యలు తీసుకోవాలని బస్సు డ్రైవర్ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

పాఠశాల పైనుంచి పడి విద్యార్థికి గాయాలు

దామెర, జూన్ 27 : దామెర సమీపంలోని ఏకశిల హైస్కూల్‌కు చెందిన ఏడో తరగతి విద్యార్థి కౌటం త్రినాథ్(12) పాఠశాల రెండో అంతస్తు నుంచి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడని ఎస్సై కొంక అశోక్ గురువారం తెలిపారు. బుధవారం రెండో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోగా రెండు కాళ్లు విరిగాయి. పాఠశాల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ కొండల్‌రెడ్డి, వార్డెన్ ప్రభాకర్ నిర్లక్ష్యంతోనే తన కొడుకు త్రినాథ్ తీవ్రంగా గాయపడ్డాడని బాలుడి తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైలు కిందపడి యువకుడి మృతి

కమలాపూర్, జూన్ 27 : మండలంలోని భీంపల్లి గ్రామశివారులో ఉప్పల్–జమ్మికుంట రైల్వేస్టేషన్ల మధ్య గంధసిరి అశోక్ (27) రైలు కిందపడి మృతి చెందినట్లు రామగుండం జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి గురువారం తెలిపారు. కమలాపూర్‌కు చెందిన అశోక్ ఆటో ట్రాల